Reg. No. M. 2580




జమీందారీ రయితుల ఆర్థిక సాంఘిక వ్యవసాయిక భాగ్యోదయమునకు

సంపుటము 2 | శనివారము | 4-3-933 | నెల్లూరు | సంచిక 26

## జప్తిఆస్తి బత్తాలకే చాలక పోవుట.

వెంకటగిరిపల్లెలలోని యొకదురంతము.

వెంకటగిరి సమీపమున అముడూరునందు రాజబంధువులు కేసవ రామానాయుడు అను ఒక రైతు గలడు. అతనికి యీ 4 ఎకరములభూమి యుండెను. పంటలు లేక కిస్తుమిక్కుటమౌటచే కిస్తుబాకికి అభూమినియీ స్టేటువారు కొనుగోలుచేసిరి. యింకను అతని కిస్తుబాకీయున్నందున అతనిశాలూరు నిల్వ ఆస్తియైన చెందియున్న పోతులు, యేడు మేకలు, 1932సం॥మార్చి ప్రాంతమున జప్తిచేసిరి. జప్తి ఆస్తిని కామపాళెం గ్రామమునసబ్ స్వాధీనపెట్టబడెను. డబ్బుగట్టి జప్తి యాస్తి విడదలపెట్టుకొనశక్తి రైతుకులేకపోయెను. సదరు దున్నపోతులలో ఒకటిచనిపోయెను. తక్కిన దున్నపోతు ఒకటి, యేడు మేకలను గలడిసంబరులో వేలమువేసిరి. జప్తిచేసిన 9మాసములకు వేలమువేయుటచే పసువులు, మేకలు క్షీణించిపోయి షుమారు రు27- లకువేలము పడినవి. వీటినిపోషించినందుకు కామపాళెంగ్రామమునసబ్ కు యివ్వవలసినబత్తా షుమారు రు40/-లు. జప్తి ఆస్తి 9మాసములకు వేలముపడుటయు, ఆస్తి రు27-లకువేలము జరుగుటయు, అదిపోను యింకను షుమారు 18/-లుబత్తాల క్రింద రైతుచెల్లించుకోవలసినట్లు యేర్పడుటయు, చూచిన ఆక్టుయెంతలోపభూయిష్టముగనుండునదియు తెలియగలదు.

ఈరాజబంధువగు రైతు, కౌన్సిలరుల ఆఫీసులతో ప్రతినిధిమనను రెండవరాజుమూయని చుట్టు తిరుగుతిరిగి విసికిపోయెను. ప్రతిపేటలోను యితను ప్రత్యక్షమే! పాపమయితను యిచ్చుకొన్న అర్జీలకు పెట్టిన కాగితాల క్రియమైనచో యితనికా కీర్తియుండెడిది. యితను చెప్పుకొనునది యేమనగా" అసలు కిస్తు చెల్లించుకొనెదను. భత్యములియ్యలేను కాబట్టి నాభూమి యీ4-లుదయచెయ్యండి" అని. ఈమూడుసంవత్సరములకు నీదిక్కు యెవరు యేమి అని విచారించు వారెవ్వరు లేకున్నది. యితనుకేవలము పేదవాడగుటచే దిక్కులేక అల్లాడుచున్నాడు.

ఈపద్ధతి మార్చు తెంపనిచో రైతులెట్లు బ్రతుకగలరు.

ఇట్లు.
శీర్షంపాటి రైతు.

## కనిగిరి వార్తలు.

(ఒకవిలేఖరి.)

కనిగిరి హైస్కూలుకు స్వంతభవనముకొరకు ఇప్పటి జిల్లాబోర్డుసభ్యులును, వెనుకకనిగిరితాలూకాబోర్డు ప్రెసిడెంటుగారును, వెంకటగిరిజమీందారుగారివకీలుగారును, అయిన యస్. నాలెకొండారెడ్డిగారి స్వంతయిల్లును సదరు హైస్కూలుకు కొనుగోలు చేయుటకు సంకల్పించుకొన్నట్లు వదంతిగాయున్నది.

రెడ్డిగారిభవనము చాలా స్వల్పక్రయముచేయునది. యింతపెద్దమొత్తము చేయుననుట ఆశ్చర్యముగానున్నది. అదిగాక పల్లెటూరులందలి యిండ్లకు బొత్తిగాధరలులేవు. యిట్టిపరిస్థితులలో జిల్లాబోర్డుమెంబర్లందరు ఆలోచించి ప్రజలసొత్తు దుర్వినియోగము చేయకుండ చూచుట అవసరమని మనవిచేయుచున్నాను.

# జమీందారీ రైతులకు విజ్ఞప్తి

(రామరపాకం గుండారెడ్డి రంగయ్యరెడ్డి— కార్యదర్శి— జమీన్ రైతు మహాసంఘము—తిరుత్తని)

సోదరులారా.

ఈదిక్కులేని మనహిందూదేశమున తప్ప మరేదేశమునకు నిటువంటిజమీందారీ పద్ధతియే లేదు. రయితువారిభూస్వాములముకాము. స్వదేశసంస్థానపు ప్రజలముకాము. యేకాలమున కేప్రభువు, కొద్దిపైకము వేసికొనిన, యూదారలకు బానిసలము.

వెంకటగిరి సంస్థానము అవిభాజ్యచట్టమునకు లోనగుటచే నింతకాలము నిలచియున్నది. మాకార్వేటినగర సంస్థానం మూడుతాలూకాలు గలది ఇప్పటివరకు పలువురు చేతులు మారినది. ఈ మూడుతాలూకాలలో నారాయణవరం, తిరుత్తణి తాలూకాలు, మూడవదియగు పళ్ళిపట్టులో కొద్దిభాగము తిరుపతి వెంకటేశ్వరస్వామి యాస్తియై విచారణకర్తలగు శ్రీమహంతువారి పరిపాలనకు లోనై యున్నది.

మనలో నైకమత్యము ఎక్కువై స్థిరపడవలె. రాజకీయ వాతావరణములోనికి మనమెక్కువగా జొక్యంకలుగజేసికోరాదు. మన కనేకకష్టములున్నవి. కాని యవిలోకులకు స్ఫుటముగ వెల్లడికాలేదు. మనమనుభవించుచున్నామే గాని యితరులకు విశదముగా మెరుకబడగల ప్రయత్నములు మాత్రము చేయజాలకయున్నారము.

ప్రతిసంఘమువారున్ను ముగ్గురు లేక ఐదుమంది ప్రముఖులు గలనొక చిన్నకమిటినొకదానిని యేర్పరచినలుప్రాంత్యములలోను సంచరించి, ఆయాయిలాకాలలో పూర్వపు, ప్రస్తుతపు స్థితిగతులేమి వాటినిరయితు లెట్లుభరించుచుండిరి? నవీనపద్ధతులు, కాలమునననుసరించి యేవిధములయిన మార్పులుండిన సుఖింపగలరు- యని కీర్ణవిచారణలు సలిపి యొకనివేదికను తయారుపరచుకొని ప్రచురణపరచడం చాల ప్రాముఖ్యము. ఇట్టికమిటీల సభ్యులుమంచి ఆర్థిక, వ్యవసాయిక, సాంఘిక, రాజకీయ జ్ఞానము, అనుభవము కలిగిన ప్రముఖులుగ యుండవలె.

కొద్దికాలమునకు యీదేశమున రాజకీయములోకూడ, ప్రభుత్వము, ప్రజల పార్టీయని పరిణమించబోవునట్లున్నది.

మేమురయితులము—రయితుకష్ట, మాకష్టసుఖముల గమనించు నాయకునికి మేముసహాయపడుట మాయాదర్శమనిన చాలు మనము (జమీందారీ రయితులము) కోరునదేమనిన? మాసరిహద్దులలోనుండు రయితువారియిలాకా (గవర్నమెంటురయితు) వలె జీవించుటకు హక్కును సంపాదించడమే యనుచుండవలయును. మనకు కావలసినది సౌకర్యమే, దీనికై మనము శాంతముతో, సంఘీభావముతో సక్రమ పద్ధతులపై నిరంతరకృషి చేయుచుండవలయును.

రానున్నది నూతన సంస్కరణములు. బ్రిటిష్ ప్రభుత్వమువారు మదాంధులైయుండు జమీందారులను తమయండచేర్చి ప్రజలపయికి స్వారివిడువపూనుచున్నారు. మనరాజధానిలో బొబ్బిలి, వెంకటగిరి,మీర్జాపుర. సంస్థానాధీశుల కుట్రలయు, సంయుక్త పరగణాల గవర్నరు సర్ మాల్కం హెయిలీగారు జమీందారులకు చేయుచుండు హితోపదేశములేయీ సందేహమునకు గొప్పనిదర్శనములు. కొంతకాలమునకు జస్టిస్‌పార్టీలో కూడ తమకు స్థానభ్రష్టత్వము కలుగునేమో యని సంశయముకలిగిన వారిలాగు శ్రీ బొబ్బిలిరాజాగారు యుక్తులుపన్ని పరిపాలనసాగించుచున్నారు. ఈమంత్రిములను చూచి ప్రతివారును కడుజాగరూకతతో మెలగవలయును.

నెల్లూరుజిల్లాలో వెంకటగిరి చాలప్రసిద్ధిమైన సంస్థానము. ఈసంస్థానపు ప్రభువంశీకులే ఉత్తరము ప్రాముఖ్యమగు సంస్థానమునకు ప్రభువులుగనున్నారు. దానధర్మములకున్ను, కవులయాదరణకున్ను చాలవన్నెకెక్కియుండిన సంస్థానము.

ఇప్పటి జమీందారులకు అనవసరంగా రాజధాని రాజకీయములలోయుండు జొక్యము, శ్రద్ధ, వ్యయము, ప్రీతితో సంస్థాన ప్రజలపై వినియోగించిన వారికిన్ని రయితాంగమునకును యెంతయో శ్రేయస్కరంగా యుండును. యేదయినచర్చవచ్చిననాటికి, రయితులు జమీందారులు యొకకమిటి నుంచుకొని విచారణచేసికొనెదమని చెప్పెదరేకాని యట్టిది నెరవేర్చగల ప్రయత్నములుమాత్రం శ్రీవెంకటగిరికుమారరాజాగారు చేసెడివారుకారు. మీామండలమున రెడ్లు, కమ్మవారుయెక్కువగ రయితులున్ను-పలుకుబడి గలవారునుకూడ. ఈతెగలలో నైకమత్యము చాలకొరవగా యున్నది. మీరుదృఢసంకల్పులై వర్తించిన యిటుజమీందారులు, అటు ప్రభుత్వంవారు ప్రజాభిప్రాయ విరోధులై మెలగ సాహసించ జాలరని యందరినమ్మకము.

సాలుకు కొన్నిసారులు వివిధమండల జమీందారీ రయితులు వారివారి నాయకులు కలసి సభలచేయుటయు, పరస్పరమండలములలో ప్రచారములు సలుపుటయు యావశ్యకములు.

సంఘనిధి, సంఘప్రచారాలు, సంఘపత్రిక వార్తాపత్రికలున్ను చాలముఖ్యం. పీ. టి. ని కలిగించుకొని స్థిరస్థాయిగ యుండులాగు చూడడం ప్రతిరయితున్ను తనవిధ్యుక్త ధర్మమని భావించవలయును.

---

## మాలకొండారెడ్డిగారి రిజిష్టరునోటీసు

జమీందారీరయితుపత్రికాసంపాదకులు, ప్రకాశకులునగు నెల్లూరు వెంకట్రామానాయుడికి, కనిగిరి న్యాయవాదులయిన యస్. మాలకొండారెడ్డిగారు యీక్రిందివిధముగ రిజిష్టరునోటీసునిచ్చిరి.

అయ్యా 4-2-933 తేది జమీందారీరయితు వారపత్రికలో "స్వర్గములోయీ ప్రెసిడెంటు ఎన్నికలు" అనుశీర్షిక క్రింద మీప్రత్యేక విలేఖరి వ్రాసియుండిన యొకవ్యాసమును మీరు ప్రకటించితిరి. తాలూకాబోర్డు అధ్యక్షుని ఎన్నికలో అయ్యపు బాలయ్యగారి నద్దనుంచి నేను లంచమును పుచ్చుకొనినానని అసత్యమయినట్టియు, దురుద్దేశపూర్వకమైనట్టియు నిందారోపణ నాయందుగావింపబడినది. నాగౌరవమును భంగపరచుటకు ఉద్దేశ్యపూర్వకముగాగాని యిటువంటి నిందనాగౌరవమును భంగపరచునని తెలిసికొనుటకు కారణములుండియు, మీరావ్యాసమును ప్రకటించి నాగౌరవమును భంగపరచితిరి.

మీరుయిటుల అవమానకరమగు వ్యాసమును ప్రకటించినందులకు వ్రాతమూలకమయినట్టియు, యేమరత్తులు లేనట్టియు, క్షమాపణ కోరవలయుననియు, ఆవ్యాస కర్తనామమును, అడ్రసును నాకు తెలుపవలయుననియు యిందుమూలకముగ మిమ్ములను కోరుచున్నాను.

రిజిష్టరు నోటీసు అందినవారం రోజులలోపల క్షమాపణ కోరనియెడల చట్టప్రకారం మీమీద నేను చర్యపుచ్చుకొనవలసియుండును

కనిగిరి. (Sd) యస్. మాలకొండారెడ్డి.
27-2-33.

ఇందుకు జవాబు రాబోవువారమున ప్రకటింతుము. జ॥ రై॥ సంపాదకుడు.

---

## వెంకటగిరి యెస్టేటునకు యూరోపియన్ దివాను

వెంకటగిరి జమీనులలో సుమారు 2 సం॥ నుండి రయితులు ఆందోళన చేయుచుండినను నేటివరకు వారికి తృప్తికరమగు విధముల వ్యవహారములు పరిష్కరింపబడినట్టుల తెలియుటలేదు. అదిగో రాజు, యిదిగో రాజాయని రాజప్రసంగములు పలుమారు వినుచున్నాముగాని ఫలితము సున్న మాత్రమున్నది. అధికారులు కేవలము పైపూతలతో తృప్తిపడి తాత్కాలికోపశమనమును కలుగజేసి, తమపైబడిన భారమును యేదోవక విధముగ తొలగదోసుకొనుటకు ప్రయత్నపడుటవలన ప్రజలకుగాని, జమీందారునకుగాని లాభకరముకాదు. మరియు పక్కాకంచలకు సంబంధించిన తగాదాలను మాత్రమే పరిష్కారము చేయజూచుటగాని, అందులో పదిగ్రామములకు మాత్రమే యీపరిష్కారము అన్వయించుటగాని, అర్థరహితముగ నున్నది. జమీందారీలోని కంచెలన్నిటియొక్క మొత్తములను పరిశీలించి, మెట్టుమొతవరకు యీమొత్తాలు పెరిగిపోయినది విచారించి, అక్రమముగ పెంచిన కంచెలను తగ్గించి, యికపైన అట్లుపెంచుటకు వీలులేకుండునట్లు కట్టుదిట్టములు చేసిన లోకహితముగనుండెడిది. నాకు తెలిసినంత వరకు అట్టివిచారణ జరుగలేదనియే వింటిని. యొకరాను రు 70 ల వరకు వసూలు చేయుచున్న పెద్ద వాకీస్తుగాని, ఎస్టేటు ద్రవ్యమును లాభకరమగు చెర్వుల మరమ్మతులు, కాల్వలు, నూతనజలాశయములకు వినియోగించుటకు మారుగ భోగలాల సత్వమునకయి ఖర్చుపెట్టుటగాని తెలివిన్యా అనుభవములేని దివానుకు ఎస్టేటు అప్పజెప్పుటగాని, ఎస్టేటు నౌకర్లకుగాని దివానుగారికిగాని వృత్తుల్లను మంజూరు చేయు పెత్తనమును మహారాజ కుమారులలో యేవక్కరికో నియమించక ప్రతివారును చలాయింపజూచుటగాని ప్రభుత్వాధికారులును ప్రజలును యేనగించుకొని, రయితుమనస్పర్థలకు కారకులని చక్కగ యేర్పడిన వారినికూడ నౌకరిలో తీసివేయక వుంచుకొనుటగాని, అనవసరముగ రయితులలో కయ్యములను కాలుత్రొవ్వ కలహప్రియులగు నౌకరులను మందలింపకుండుటగాని, నకరుచేసిన వృత్తుల్లను నకరు పాలింపనీయకుండుటగాని, చక్కని పరిపాలనమునకు సూచనలుకావు. తాబేదారులు సయుక్తినములతో నడచుకొని సరిగతముపనులు చేయుచు, జమీందారులకు చాడీలుచెప్పి కలహములను పెంచకుండునట్లు చేయవలెను. అళ్వారు, కాశ్మీరము, పుదుక్కోట మొదలగు సంస్థానములందు యూరోపియన్ ఉద్యోగస్థులను నియమించుచున్నట్లు, యీసంస్థానమందు కూడయేర్పాటు జరిగినతప్ప, సంస్థానపరిపాలన బాగుపడదని నాఅభిప్రాయము. ప్రభుత్వమువారు యీసలహాను గైకొందురని విన్నవించుచున్నాను.

ఒకజమీందారీగ్రామ విలేఖరి.

---

## జిల్లాబోర్డు యుదంతములు

జిల్లాబోర్డుప్రెసిడెంటు యెలక్షన్ 9-2-33 తేదీన జరిగినది. అనుకొన్నట్లు అధ్యక్షులవారి ఫర్మానబోర్డు కాకితాలకు కాలేదు. నౌకరుల నిర్ణయాలు, టెండరు మొదలగు రిజర్వుడు సబ్జక్టులు మాత్రం ప్రెసిడెంటుగారివద్దనే యుంచుకొని తక్కిన చిల్లరసిద్ధాంతములు వైస్ప్రెసిడెంటుగారికి పవర్సు డెలిగేటుచేసి అధ్యక్షులవారు డిల్లీకి పోయియున్నారు. జాయింటు పార్లమెంటరికమిటీలో తానొకసభ్యుడుగా యుండుటకు ప్రయత్నించుటకే డిల్లీకి పోయిరని వదంతిగాయున్నది.

వైస్ప్రెసిడెంటుగారు అసెంబ్లీసభ్యులగుటచే వీరుగాక డిల్లీకి వేంచేసిన జూపల్లి వెంకటరామారావుగారే జిల్లాబోర్డు పరిపాలింతురని యనుకొనుచున్నారు.

జమీందారీ రైతు

4-3-33 శనివారము

## వెంకటగిరికి యూరపియన్ దివాను.

పై శీర్షిక క్రింద ఒకానొక జమీందారిగ్రామ విలేఖరి వ్రాసిన వ్యాసముతో మేము ఏకీభవింపజాలము. వెంకటగిరి రయితులనుభవించుచున్న కష్టములు దుర్భరమేయని యొప్పుకొందుము కాని సూచింపబడిన మార్గము వానిని నివారింపజాలదు. కాశ్మీరము అల్వారు స్వదేశ సంస్థానములను ఈ పట్టున మార్గదర్శకముగా గొనుట కేవలము పొరబాటు. ప్రజల యసంతుష్టికి కారణభూతమైన ఆర్థిక పరిస్థితులు, భరింపరాని పన్నులు, తాబేదారుల నిరంకుశత్వము. అతృప్తికరమైన జలాధారములు, పాలకుల పరదేశనివాసము మొదలగు వానియందు సామ్యముండవచ్చునుగాని పైసంస్థానములందు రగులొ్కనుచుండు మతభేదములు మనకెక్కడివి? మరియు మనవారియందు వెంకటగిరివంటి చిన్న జమీందారీ వ్యవహారములను సమర్థతతో చక్కబెట్టగలవారు లేరనుట మన నాగరకతకు గానిప్రాచీన కాలమునుండి మనదేశమునుద్ధరించిన మంత్రి పుంగముల శేముషీవిశేసలకుగాని గౌరవప్రదముగాదు.

ప్రస్తుతస్థితిగతులు బాగుపరచుటకు మార్గాంతములు లేకున్నచో ప్రభుత్వమువారును డిప్యూటీ కలెక్టరుహోదాకు తక్కువగాని సమర్థులైన అనుభవజ్ఞులైన విశాల హృదయముగల ప్రభుత్వోద్యోగిని జమీందారునకును రయితులకును గల భేదములకు నిజమయిన కారణము నరసి వానిని సవరించి కార్యములు చక్కబడువరకు నియమించుట కెవ్వరికిగాని యేయభ్యంతరముండదని తలచెదము. ఇట్టి యపోహలకు మహారాజాగారు మంతిమాత్రమును అవకాశమొసంగక స్వయముగ నొక్కసారి జమీను వ్యవహారము పారజూచి రయితులనొటుబెట్టు ఇబ్బందులను తొలగించివారి కృతజ్ఞతను జూరగొందురని విశ్వసించుచున్నాము.

## జిల్లా బ్యాంకి నూతన పాలకవర్గము.

మా జిల్లాబ్యాంకి నూతన పాలకవర్గము సభ్యులయందేగాక పద్ధతులందు కూడ నూతన మార్గముల ద్రొక్కజూచుట ఎవల్యూషన్ సిద్ధాంతములకు అనుగుణ్యముగానే యున్నది. తెలియక చెప్పినారా పెద్దలు "క్రొత్తొక వింతయని." ప్రాత ప్రెసిడెంటుగారు మరియొక కార్యనిర్వాహక సభ్యునితోకూడ ఏరనకను పూరు పరపతిసంఘమును తనిఖీచేసి సంఘ కార్యదర్శి (దక్షిణ పినాకిని పరపతిసంఘముల యూనియన్ ప్రెసిడెంటును, మొన్న జరిగిన నెల్లూరుతాలూకా పరపతిసంఘముల కాన్ఫరెన్సు ఆహ్వానాధ్యక్షుడు) 700 రూపాయలను ఇద్దరు బాకీదార్లయొద్ద 4-8-31 తేదీన వసూలుచేసి ఆతేదీననే వారు సంఘమునకు చెల్లించవలసిన బాకీకి జమకట్టితిననియు, వారికి రసీదు వ్రాసి యిచ్చి సంఘచిట్టాకు జమకట్టక 5-11-32 తేదీన నెల్లూరుజిల్లా బ్యాంకికి పై బాకీదారులు బాకీ మొత్తమును చెల్లించలేదనియు, భూముల నమ్మజూపి యున్నారని రిపోర్టు వ్రాసెననియు, యీ రూ 700 లు కార్యదర్శి అయిన పాతపాటి హనుమంతరావుగారే యింతకాలము తనయొద్దయుంచుకొని యుండవలెననియు, దార్యదర్శి యిచ్చిన రశీదును బట్టియు, బాకీదార్ల స్టేటుమెంటును బట్టియు, యీ సొమ్మును చెల్లించుటకై బాకీదార్లభూమి విక్రయ దస్తావేజులను బట్టియు తేలుచున్నదని విచారణపై నిర్ణయించిరి. ఆపై తగిన చర్యను తీసుకొనవలయునని డిప్యుటి రిజిస్ట్రారు వారికి తెలియపరచిరి. రిజిస్ట్రారుగారు తమ తాబేదార్లద్వారా జరిపించిన విచారణలో పై నేరారోపణ అసత్యమని అభిప్రాయ పడిరని తెలియుచున్నది. జిల్లాబ్యాంకు ప్రెసిడెంటు వంటి బాధ్యతాయుతమైన స్థానము వహించిన అనధికారవ్యక్తికిని, డిప్టి రిజిస్ట్రారువంటి ప్రభుత్వోద్యోగికిని, తీవ్రమైన భేదాభిప్రాయము కల్గినపుడు, నిజమును కనుగొనుటకై యెట్టి యేర్పాట్లను కొఆపరేటివ్ సొసైటీల నూతన ఆక్టు కూడ సూచించి యుండలేదు. ఏదియెట్లున్నను మా జిల్లాబ్యాంకి నూతన నిర్వాహక వర్గము డిప్టి రిజిస్ట్రారు వారి సమక్షముననే జరిపిన ప్రథమ సమావేశమునందు అధ్యక్ష స్థానమునకు చూపవలసిన సామాన్య మర్యాదలైనను పాటింపక రిజిస్ట్రారుగారి అభిప్రాయమునే నమ్ముకొని ప్రాత అధ్యక్షులవారి అభిప్రాయమును త్రోసిపుచ్చి, రిపోర్టుపై చర్య అనవసరమని తీర్మానించుట నూతనాధ్యక్షుల స్వపక్షీయులకైనను కొంత యచ్చెరువును కలిగింపకమానదని యూహించెదము. లేకున్నచో గురుగింజమచ్చు సామ్యమునైనను జ్ఞాపకమునకు తెచ్చుకొని, నిర్వాహక వర్గ సభ్యులు సోదర కార్యదర్శి యెడవుదార హృదయమునైన జూపియుండవచ్చు. యీ కాలమున యిదియు కూడ శ్లాఘనీయమే.

## స్వీకారము

యం. యస్. నరసింహారావుగారు మాకు హితవు గరపుటకు వ్రాసిన లేఖను వందనములతో నందు-

కొంటిమి. న్యాయవాదులకు కోర్టుల యుండేగాక వీధి పురాణములలో సైతము శ్రమనొసంగుచున్న యొస్టేటువారి చర్యస్తుత్యార్హంకాదు. నరసింహారావుగారిని యీ కార్యమునకు ప్రేరేపించిన మూలకారణమును తీర్పుమాకంటె వెంకటగిరివారే సమర్థులు.

---

## మునిసిపల్ బడ్జెటు

---

రు 7000 లు లోటు-నూతన పన్నులు-పాలనా విధానము బయటపడుట.

ఇంజనీరుగారి జీతము రు 150 నుండి రు 200 లకు హెచ్చుచేయబడెను. వీరి మోటారు అలవెన్సు రు 50 నుండి రు 40 లకు తగ్గించబడెను. ఆఫీసు మేనేజరు గారికి రు 10 లు ప్రమోషన్ యివ్వబడెను. నూతన కట్టడములకు పెరుటి భూకు అంకణము 1-కి 8 అణాలును, మిద్దెలకు అంకణమునకు 4 అణాలును, కట్టడముల రిపేరునకు పైవాటిలో అర్ధచార్జియును, లైసెన్సు ఫీజులు విధించబడెను. ఖాళీస్థలములవిలువమీద 100-కి రు 1-2-0 నూతన పన్ను విధించబడెను. కంటింజన్సీలలో రు 4000 లు తగ్గింపబడెను. పాతరోడ్ల రిపేరునకు రు 3600 లు కొంక్షను చేయబడెను. రెండవ టాక్సు సూపరింటెండెంటును పొక సంవత్సర కాలము టెంపొరరిగా నియమించిరి. మునిసిపాలిటి మురికినీళ్ళకాల్వలలోనికి యిండ్లలోనుంచి పోవుచిన్నకాల్వలకు 1 అడుగునకు 2 అణాలు పన్నువిధింపబడెను.

పై విషయములను పరిశీలించిన మునిసిపాలిటి పాలన యేయే సూత్రములు పద్ధతులు బట్టి నడచుచున్నదో గోచరించుటలేదు. గత సంవత్సరము యింజనీరు గారి జీతమును రు 230 నుండి రు 150 లకు తగ్గించి, మునిసిపాలిటి యింతకు హెచ్చుగ యిచ్చుటకు శక్తిలేదనియు, యింజనీరు గారు చేయు పనులకు ఎక్కువ జీతము

## మునిసిపల్ స్పెషల్‌సమావేశము-చేర్మనుగారిగారడీ

---

నైపుచేర్మను గారధ్యక్షత క్రింద జరిగిన ఈసమావేశమునందు తే 11-2-33 ది గోర్జెల ఖసాయి దొడ్డిని రు 2390 లకు సయ్యద్ చిన్నిసాసాహేబుగారికి ఖాయపరచుచు కవున్సిలువారు గావించిన తీర్మానమును అర్హులుకారనియు కారణము చెప్పిన కవున్సిలువారే యీ సంవత్సరము రు 50 లు హెచ్చుచేయుటకు కారణమేమి? గత యొలక్షనులో చేర్మనుగారి ప్రతిపక్షులకు సహాయము చేసిననాడి క్రోధముతో జీతము రు 80 లు తగ్గించుటయు, నురల వీరికి అనుకూలురై, వీరి ఆదరాభిమానములను సంపాదించినంతనే హెచ్చుచేయుటయా వీరి పాలనా విధానము? జీతములు హెచ్చించుటలో సిబ్బందికంతకును హెచ్చుచేయుట సమంజసముగ నుండును గాని మేనేజరు వొక్కరికి ప్రత్యేకముగ చేయుట ధర్మముకాదు. సక్రమ పరిపాలన అనిపించుకొనదు.

ఒకవంక నూతన కట్టడములకు లైసెన్సు ఫీజులను విధించుచు, ఖాళీస్థలముల మీద గత సంవత్సరము 80 చదరపు గజములకు 3 అణాలు వుండినపన్నును ఖాళీస్థలముల విలువమీద 100-కి రు 1-2-0 లకు హెచ్చుచేయుచు, వీరిష్టమువచ్చిన వారికి వీరు కోరినటుల జీతము హెచ్చించుటమునకు డబ్బుయెవరిది?

ఖర్చుచేయునది ప్రజల ధనమని వీరికిస్ఫురించుటలేదా? ఇందులకేనా వీరిని ప్రజలు తమ ప్రతినిధులుగ యెన్నుకొనినది? ఇటుల చేయుట ప్రజల సొమ్మును దుర్వినియోగపరచుటయా, లేక సద్వినియోగ పరచుటయా?

---

ము పునరాలోచనకు వచ్చెను. ఖసాయి దొడ్డియేలమును రద్దుపరచవలెననియు రు2500 తీసుకొనదగనియు, ఏలమునకు వచ్చుటకు తనకుఅవకాశము లేనందునరాలేదనియు మరియొకరు 11-2-33 తేదికి పూర్వమే రిజిష్టరు అర్జీ చేర్మనుగారికి యివ్వబడియు, 11-2-33 మీటింగునందు యీఅర్జీ విషయము చేర్మనుగారు కవున్సిలర్లకు తెలియ చేయకపోయి యేలం

ఖాయపరచుచుగావింపబడినతీర్మానమును పునరాలోచనసలుపవలయునని కొందరు కౌన్సిలర్లు కోరగా యీ స్పెషలు సమావేశము గావింపబడెను.

---

తే 26-2-33 దినిలచిపోయిన

## నెల్లూరు జిల్లా జమీందారీ రయితు మహాసభ.

## తే 25-3-33ది జరుగును.

---

ఏలం ఖాయపరచుటకు ముందుగనే రిజిస్టరు అర్జీవచ్చెననియు, దీని విషయం మీటింగులో యెవరికిని తెలియకుండెననియు, యేలంను రద్దుపరచిన అయిదారు వందలు అధికంగ వచ్చునటుల తెలియుచున్నదనియు, బడ్జెటు లోటు కల్గియుండ ఏలంను రద్దుపరచుట సమంజసంగ నుండుననియు, ముంగమూరు సుబ్బరావుగారు మరికొందరు చర్చించిరి. చేర్మను పార్టీ వారు పై రిజిస్టరు అర్జీ విషయమై చేర్మను గారు 11-2-33 తేది మీటింగులో ప్రస్తావనకు తెచ్చినారనియు, తాము వింటిమనియు సమర్థించిరి. చేర్మను పార్టీవారికి మాత్రం వినపడుటయు, యితర పార్టీవారికి వినపడకపోవడం కడువింతగనున్నది. తనపార్టీ వారికే వినపడునటులను, యితర పార్టీవారి కెవ్వరికిని వినబడకుండునటుల చెప్పుటయందు చేర్మనుగారు చేసినగారడం మిక్కిలి ప్రశంసింపతగియున్నది. తీర్మానమిది ఓటుకు పెట్టబడి ఏలం ఖాయపరుపబడెను

---

# ఆర్థికా దర్శనములు.

—:o:—

(ఒక సాంఘికరసము.)

గతసంచికానుబంధము.

పైనుదహరించిన అట్టి సందర్భములలో నివసించియున్న కూలివాండ్ల కూలీలు తగ్గించవలయునుగదా. అంత తక్కువ కూలికి సమకూలీలు పనిచేయ నిచ్చగించనియెడల వారిని పనిలోనుండి తొలగించి అంత కన్నను తక్కువకు పనిచేయ సిద్ధముగానున్న వారిని ఆ తక్కువకూలికి నియమించవచ్చునుగదా! అందువలన లాభాపేక్షగల వ్యాపారస్థులకు పనిచేయువారు హెచ్చుగా యుండుటవలన వారికి కూలి తగ్గును. వారి కూలీ ఖర్చు తగ్గును. లాభము హెచ్చును. కాని కూలీల యొక్క తక్కువ కూలివలన కూలి వాండ్లు సరియైన భోజనము చేయలేరు. శుభ్ర ముగానుండియు విశాలముగానుండియు యిండ్లలో నుండ లేరు. శుభ్రముగు వస్త్రములు ధరించలేరు. ఖర్చుచేసిన శ్రమకు సరియైన విందు తీసుకొనలేరు. వేరొకటైనను దేనికొరకైనను వారి యనారోగ్యమునకు కారణమగు చున్నది. దీనివల్ల వారు చిన్నదైనట్టియు మంచి గాలిలేనట్టియు శుభ్రములేనట్టియు యిండ్లలో నివ సించుటచే వీరినివాసములు మహా వ్యాధులకాస్పదమై వీరి బిడ్డలకు అనారోగ్యము కలుగజేసి వీరికి బాల్యమందే మృత్యు సంప్రాప్తము కల్గుచున్నది.

దీనివలన వీరు లాభము కొరకు వ్యాపారము చేయుచు అందులో వీరి యిష్టమువచ్చినట్లు యీ వ్యాపారములు సాగించుటచే ప్రజలకు కల్గు హాని తెలిసినది. వీరిష్టమువచ్చినట్లు వ్యాపారము చేసిన వెనుక మిగిలిన ప్రజలకు క్షేమము చేయుచే కలుగ చేయునను సిద్ధాంతమువట్టి మిధ్యయని తేటతెల్ల మయ్యెను. అటువెనుక సంఘ శ్రేయోభిలాషుల యాందోళన చేసిరి. పిల్లలకు హెచ్చుగంటలు పనిచేయించుటచేతను స్త్రీలచే హెచ్చుపని చేయించుటచేతను సంఘమునకుచేటు వాటిల్లుననియును పని వారలచే చాలకఠినమగు పనులు దినములో హెచ్చు గంటలు చేయించుటచేతను సంఘమునకు చేటువా టిల్లు చున్నదనియును యాందోళన సల్పిరి. దీని వలన ప్రభుత్వమువారు కూలివాండ్ల క్షేమముకొరకై యంత్రశాలలలో పిల్లలు స్త్రీలు పనిచేయు విషయము లోను పనిచేయువారు పనిచేయుగంటలు విషయములోను చట్టమును నిర్మాణముచేసిరి. దీనివలన వ్యాపార స్థులు వారి వ్యాపార కార్యక్రమమునందు సంపూర్ణ స్వాతంత్ర్యముండవలెనను సిద్ధాంతమును ఎదిర్చిరి. దీనివలన వ్యాపారస్థులు చిన్నపిల్లలను వారియిష్టమువచ్చినట్లు పనిలోనుంచుకొన వీలులేదు. స్త్రీలను హెచ్చుకాలమును రాత్రియందును పనిలో నుంచవీలులేదు. పనివాండ్లచే హెచ్చుగంటలు పని చేయించ వీలులేదు కాని యింతను పనిలోనుండు వారికి జీతములు తామిష్టమువచ్చినట్లు యిచ్చుటకు లేదు. కొన్ని దేశములలో కూలి నిర్ణయముచేయు టకును తక్కువకూలి యీయకుండునట్లును తగిన కట్టుదిట్టములు ప్రభుత్వములవారు చేసినారు. కాని యింతను కూలివారిని తామిష్టమువచ్చినట్లు యిష్టములేనప్పుడు తీసివేసి వారిని నిరాధారులుగజేయు యధికారము వ్యాపారము నడుపునట్టి వ్యాపారస్థుల యధీనమునందే యున్నది. దీనివలన కూలిపనిచేయునట్టియు తాము బాల్యమున్నట్టియు ప్రజలయొక్క అంత యధికార ములోనున్న వ్యాపారస్థులయొక్కయు వారి ప్రతి నిధులయొక్కయు దయపై యాధారపడియుండును. యిట్టి గొప్ప యధికారములలో యుండువారికి దయ యనునదియుండుట చాలయరుదు. అదియుండుట చాల యస్వాభావికము, ఎంతవరకును తమ మాటనే చెల్లించుకొను యధికారముండు వారలకు, తమయొక్క యధికార గౌరవ్యమువలన, యితరులను తమయెడభయ భ్రాంతులు కలవారుగజేసికొన జూచుట సహజము. తమయొక్క యభిప్రాయమే హెచ్చయినదనియు తమయభిప్రాయము నెదుర్చు వారు దుర్గుణులనియును ఎంచుటయును, అట్టి వ్యతి రేకులను యణగద్రొక్కుట తమ విద్యుక్తకర్మమని యును ఎంచుట తప్ప యితర యభిప్రాయముండుట యరుదు. అందువల్ల తమ క్రిందనున్నవారు వీరి ననుసరింపవలెను. వీరిపాటలకు తాళమువేయవ లెను. వీరెదుర్చువారిని తమ తాబేదార్లుకూడ యెదిర్పవలెను. అట్లు చేయనియెడల అట్టి తాబే దారులను వీరు నౌకరిలోనుండి తరిమివేయుదురు.

(సశేషము.)

---

ప్రపోజుచేసినవారి విషయమంతట్లుంచి ప్రతిబావాసనలు గట్టినను గిట్టకున్నను ముఖ్యమగు న్యాయవాదులలో నాకరుగాయుండి విద్యార్థిస్థులైన విశ్వనాధరావుగా రంతటివారలలోడి న్యాయవాదిని సెకండుకేసి లోన వోటివ్వక వోసగించుటకు విద్యార్థికలోకమంతయు గర్హించుచున్నది.

(ఒకవిలేఖరి.)

## బ్యాంకి యెన్నికలు

కోఆప్షన్

నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ బ్యాంకి కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ఈనెల తే21ది జరిగినది. ఎన్నికోబడ వలసిన సభ్యులు ముగ్గురు. పోటీచేసినవారు10మంది. వీరిలో ఈక్రిందివారు గెలిచిరి.

1: శిద్దాంతం వెంకటసుబ్బయ్యగారు, (కావలి).

2: కాకుటూరు వెంకటరమణారెడ్డిగారు, (అల్లూరు).

3: కాకుటూరునరసింహారావుగారు (నెల్లూరు).

కార్యనిర్వాహక సభ్యుల ఎన్నిక.

22తేదిన కార్య నిర్వాహక వర్గపు యెన్నికలు జరిగినవి. పోటీచేసిన వారు 7గురు. అందులో ఈక్రిందిఏగురుజయించిరి.

1: జొన్నలగడ్డ శ్రీహరినారాయణగారు.

2: పెల్లేటి వెంకటసుబ్బారెడ్డిగారు.

3: ఉదూరు రామచంద్రారెడ్డిగారు.

14: వావిళ్ళ కామాక్షయ్యగారు.

5: కాటంరెడ్డి సుందరరామిరెడ్డిగారు.

ఓడినవారు.

కే. వి. రాఘవాచార్యులవారు. (పూర్వపు అధ్యక్షులు)

మన్నేపల్లి రామకృష్ణరావుగారు (సహకార పత్రిక సంపాదకులు.)

అధ్యక్ష ఎన్నికలు.

అధ్యక్షుడు

పన్నేటి విశ్వనాథరావుగారు.

ఉపాధ్యక్షుడు

రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు.

ఎన్నుకోబడిరి.

### విచారకరవిషయము

కోఆప్షన్లో పోటీచేసినవారిలో న్యాయ వాది నాగిలకొండనరసింగరావు గారొకరు. వారికే రు ప్రపోజుచేసినది దర్శివెంకయ్యగారు. సెకండు చేసినది బ్యాంకిఅధ్యక్షులయిన ఒవ్వేటి విశ్వనాధ రావుగారు. చివరకు వీరివోట్లు లెక్కింపుకుహాజరు ఒకవోటుగూడలేదు. అనగా ప్రపోజు చేసినవా రు సెకండుచేసినవారుగూడ వీరికివోటివ్వలేదు.

# చుండి యెస్టేటు — రైతులు.

చుండియెస్టేటు పరిస్థితులు హాహాకారభత్సము గానున్నవి. దుర్వ్యసనములు మెండగుటచే ఆయము, వ్యయమునకుసరిపోవుటలేదు. సర్కారుకు కట్టవలసిన పేష్కషు సం॥ 1కి రు. 18,000 లు. దీనిని 10 వాయిదాలలో కట్టవలెను. పేష్కషు సకాలమునకు కట్టనందున భూములుగాని, మోటారుకారుగాని రెండు జప్తు చేయుటకద్దు. ఈవాయిదా పేష్కషుకు కూడ 10 రోజులు క్రితము యెస్టేటువారి మోటారుకారు జప్తు చేయబడినది.

చుండి చెరువు కట్టతెగి 10 సంవత్సరములైనది. యింతవరకు దానిని పూడ్పించిన పాపమున పోయినదిలేదు. యీజమీనులో చెర్వులస్థితి పైవిషయముల బట్టి మీ పాఠకులు గ్రహింపగలరు.

ఈ ఆర్థికదుస్థితివలన యిప్పటికి 18 మాసములుగా నౌకర్లకు జీతాలులేవు. వెంకటగిరిలో 6 మాసములజీతాలే నిల్వయుండునని విన్నాము. మా యెస్టేటుకథ అంతకు మించినది యీవిషయమున.

సంతోషకరవిషయ మొకటి కద్దు. రయితులపై చలపాదితనముతో రయితుల బాధించి పీల్చి పిప్పిచేయుటకు దురూవా మాత్రము జమీందారుగారికి లేదు. కావునజమీందారన్న ప్రజలలో అసూయలేదు. స్థానిక సంస్థలు మొదలగు వాటికెక్కవలెననుయూహాలేదు. ఆవిషయముల జోక్యము పుచ్చుకొనరు.

ఈయెస్టేటు చిన్నదైనను యింపార్టబుల్ యెస్టేటు చట్టము నీడను దాగియున్నది. ఆకారణమున డిక్రీ బాకీదారులు యెస్టేటు జోలికి రాజాలకున్నారు. వీరిస్వంతఆస్థి యగు రామ భూపాలపురమును యితరబాకీదారులు జప్తుచేసి ఈ నెలలో వేలమునకు తెచ్చియున్నారు.

ఈ పరిస్థితులు గమనించిన జమీందారీలకన్నిటికి వర్తించునట్లు శాసనసభ యందొక బిల్లుపెట్టి జమీందారుల మేనేజమెంటు తొలగించి యొక కమిటి స్వాధీనముచేసి పరిపాలన సాగించిన రయితులకు కొంత మేలుగా యుండునేమోగాని యీపరిస్థితులలో యిట్లేయుంచిన యికముందు రయితులు మరింత దుర్భర బాధలకులోను గావలసియుందురు. జమీందారులు తమ యెస్టేట్లు చక్కబెట్టుకొనందువల్ల తాముచెడుటలేదుగాని (యింపార్టబుల్ యెస్టేట్లగుటవల్ల) రయితులు పూర్తిగా చెడిపోవుచున్నారు. కావున శాసనసభ్యులు వెంటనేకర్తవ్యమూహించుట ధర్మము.

"ఒకవిలేఖరి."

# వెంకటగిరి యెస్టేటు రైతుల కొక మనవి.

రైతులకును, జమీందారుగారికిని యీమధ్యజరిగిన రాజీయేర్పాట్లకు భిన్నముగా యెస్టేటుద్యోగులు కొన్నిఅక్రమవసూళ్ళుచేయుచున్నట్లు తెలియుచున్నది. అది చాలా అక్రమముగాన రయితులకు తెలియుటకు యీక్రింది ప్రకటన చేయుడమయినది.

1. కంచెలపుల్లరుల వాయిదాల ప్రకారం చెల్లించినచో వోట్లుయివ్వలేదని గాని యితరకారణములవలనగాని కంచెలు గ్రామస్థులకు యివ్వమని చెప్పుటకు అధికారములేదు. యిచ్చియేతీరవలెను.

2. కంచెలపై యిదివరకు రు 1 కి 0-1-6 ల వంతున వసూలు చేయుచున్న యిన్కంటాక్సుగాని, అదేరేటుతో వసూలు చేయుచున్న ల్యాండుసెస్సుగాని యికమీదట వసూలు పరచ కూడదు.

3. పట్టామొత్తములపై రు 1 కి 0-0-2 వంతున వెంకటగిరి, పోలూరు తాలూకాలలో వసూలుచేయుచుండిన శివుడిమేర, కోదండరామస్వామి ఉభయములను మాదిరి అక్రమసెల్సులు వసూలు పరచకూడదు. దావాలలో యీసెస్సులు చేర్చకూడదు.

(గాన దావాలలో యీవిషయములు జాగ్రత్తగా గమనించవలెను.)

4. కంచెమొత్తములలో నిల్వయుండు మొత్తములకు రు 100 కి 0-8-0 కంటె హెచ్చువడ్డీకోరుటకు అధికారము లేదు.

మరి కొన్నిషరత్తులును కలవు. కాన రయితుసోదరులారా! పైయేర్పాట్లకు భిన్నముగా నడుచుకొనవలదని ప్రార్థన. ఏపరిస్థితులలోనుకంచెపుల్లరుల పెంచుటకుగాని, పోటాపోటీ చేయుటకుగాని యెస్టేటువారికి అధికారములేదు. కాని యేకంచగాని రయితులు తీసుకొననిచో యెస్టేటువారే కాపువారి చేసుకొందురు.

ఉత్తరాదితాలూకాలలో యిన్కంటాక్సు, ల్యాండుసెస్సు కలిపి ఒకమొత్తముగా తీసికొనుచున్నట్లు మాకు తెలియుచున్నది. అట్లుచేయుటకు యెస్టేటువారికి అధికారములేదు. గ్రామస్థులు పైయిన్టాక్సు, ల్యాండుసెస్సు తగ్గించి కంచెమొత్తములు కట్టవలెను.

ఇట్లు
బద్దిపూడి వెంకటనారాయణరెడ్డి.
వెం- జ- రై- సంఘసెక్రిటరి,
నెల్లూరు.

# గుట్టు బైటబడినది.

వెంకటగిరి సబ్ మేజిస్ట్రేటు కోర్టులో జూపల్లి వెంకటరామారావుగారు ఈ నెల 25 తేది సాక్ష్యమిచ్చుటలో తాను వెంకటగిరి యెస్టేటు నౌకరులో నున్నట్టును, తనతమ్ముడు యెస్టేటుయిలాకా ఫారెస్టు రేంజరుగాయున్నట్టును చెప్పియున్నారు.

యిదివరకుతాను యెస్టేటు నౌకరు కాననిన్ని, వీరితమ్ముడు రాజగోపాలరావుగారిని ఉద్యోగమునుండి తొలగించినట్టు యెస్టేటువారు అధికారులవద్ద చెప్పినట్లు తెలియుచున్నది.

వీరుయెస్టేటు నౌకరయినచో కుమారరాజాగారు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగా యుండుటవలనబట్టి వీరుమెంబరుగాగాని, యిదివరకు వైస్ప్రెసిడెంటుగాగాని యుండుటకు వీలులేదు. యిప్పటివారుగారు సయితము జిల్లాబోర్డు మెంబరుగాయున్నారు. ఈచట్టవిరుద్ధకార్యమునకు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారుయేమిసమాధానమిత్తురో?

"ఒక ఓటరు"

## నకలుమందులను చూచి మోసపోకుడు.

నలుబది సంవత్సరములుగా ప్రఖ్యాతిజెందినది. కేవలము బాధసాధని.




తలనొప్పుల మాన్పును, వాయుపోటుల బాపును, పార్శ్వపు నొప్పుల పారదోలును, పోట్ల పోగొట్టును, తేళ్లుకుట్ల క్షేమంబును, వాపుల రూపుమాపును, దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

మద్రాసు, మైసూరు రాష్ట్రములకు ముఖ్యపు ఏజంట్లు,
ప్యాం అండు కంపెని,
6, బందరువీధి, మద్రాసు

అమృతాంజనం డిపో,
మద్రాసు, బొంబాయి,
కలకత్తా.


## ఉపాసనా ప్రభావము.

---

మీ భవిష్యత్తులోని ప్రశ్నలకు దివ్యదృష్టివలన పరిష్కారమైన సమాధానములను వ్రాసి వి.పి. పోస్టుద్వారా మీకు పంపుదుము. 6ప్రశ్నలకు రూ॥ 1-4-0. 12ప్రశ్నలకు రూ॥ 2-4-0.

మీ గృహములయొక్కయు, పశుశాలలయొక్కయు, లేక నూతన స్థలముల యొక్కయు ప్లానుల ను వేసిపంపిన వాటియొక్క బలాబలములును; అంకు,వాస్తు, భూగర్భశల్య జల ప్రయోగ పిశాచాది దోషము లున్నవో లేవో పరిశోధించి చూచి యుండినచో వాటికి శాంత్యాది విధులు మొదలగు ప్రతియంశములకు విపులముగా వివరముతెల్పుదుము.- ఇందులకు వి. పి. ఖర్చులతో సహావ్రాస్ట్ రూ.2-40

సమగ్రహదోషములు తొలగుటకును ప్రయోగ లక్షణములు విడిపోవుటకును భూత ప్రేత పిశాచముల బాధలు తొలగుటకును సమస్త వశీకరణాదులకును మహామంత్రయంత్రతా యెత్తులుపంపుదుము.

అడ్రసు:— "మాంత్రిక చక్రవర్తి"
ప్రొఫెసరు అంజర్, ఎం. ఎ,
అక్కన్నీర్చు, బెజవాడ.


# డెర్బి స్వీప్ (లాటరీ)

## మ్యూచుయల్ క్లబ్బు లిమిటెడ్ వారిచే నడుపబడుచున్నది.

చందా, మామూలుమెయిల్ తే 26—4—33 ది సం॥ వరకు టిక్కెట్టు 1-కి రు 4—12—0 లు.

---

# లింకోలన్ షైర్ హ్యాండీక్యాప్ స్వీపులాటరీ.

---

## మ్యూచుయల్ క్లబ్బు వారిచే నడుపబడుచున్నది

22 మార్చి 1933 సం॥ తేదిని లింకోలన్ (ఇంగ్లాండు)లో పందెము జరుగును.

చందా, కేబిలు ది 10 3 33 సం॥ వరకు టిక్కెట్టు 1-కి రు 5 4 0 లు.

ఈపై రెండుక్లబ్బులటిక్కెట్లున్ను దిగువ విలాసదారుయొద్ద దొరుకును. గనుక సొమ్ముతో ఆర్డర్లుపంపుకోవచ్చును

టి. వి. రెడ్డి,
అధికారమును పొందిన ఏజెంటు.

రాజమండ్రి (తూర్పు గోదావరిజిల్లా.)


సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు, నెల్లూరు, వెంకటరామానారాయుడు, జమీందారీరైతు ముద్రణాలయం, రాజవీధి, నెల్లూరు.